జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
బుధవారం 22 జనవరి 2025



## పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు మట్టా.





### ప్రభుత్వ పథకాల అమలుకు

# పారదర్శకంగా అర్హుల ఎంపిక

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
- ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్‌లో నిర్వహించిన గ్రామ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



# విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి



4

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఐఐటి, జేఈఈ ప్రవేశాల ఆన్లైన్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినులకు నిపుణులతో గైడెన్స్ అందించాలి
- కళాశాల ప్రాంగణంలో ప్రతి బ్యాచ్ కు గుర్తుగా మొక్కలు నాటాలి
- డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## గొల్లగూడెంలో గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు..

**తల్లాడ, జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమల్లో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. వాటిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల లిస్టు బయటకు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఆత్మీయ భరోసాలు భాగంగా భూములు ఉన్నవారికి సైతం పేర్లు వచ్చాయని, అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారుల జాబితా రాలేదని గ్రామస్తులు వాపోయారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా గతంలో ఇల్లు, భూములు, ఆర్థికంగా ఉన్నావారి పేర్లే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్గానికి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు వచ్చిందని, వాటిని పరిశీలించి అధికారులు అర్హులైన జాబితాను తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి : జిల్లా ఎస్పీ**

**వనపర్తి :** వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రావుల మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి మరియు చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మనీ మేనేజ్మెంట్ గురించి కూడా తెలియజేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆఖటూ భాష నాయక్ , అరుణ గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని




వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ంఒఆఓ సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవాలి మరియు ఉద్గం పోర్టల్ గురించి కూడా తెలియజేశారు.. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ గారు మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా ఖఓూఃజ, ఖఓఏఏఃజ మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఆత్మీయ, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు

**కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట :** అర్హత ఉన్నవారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం దర్గా గ్రామంలో మరియు చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం నుండి 24 వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితా ను గ్రామసభలలో సభ్యులకు వినిపించి అనర్హులు మరియు అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీ ఎస్ లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇవ్వడం జరుగుతుందని. వ్యవసాయ యోగ్యమైన



భూములను గుర్తించి రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అదేవిధంగా వ్యవసాయ యోగ్యం కానీ రాళ్లు రప్పలు ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల కింద పైన భూమి, రహదారులు, వెంచర్లు తదితర భూములకు రైతు భరోసా ఇవ్వడం కుదరదని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి మరియు కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం మరియు సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు మరియు అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ..వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంత మంది సొంత ఇంటి జాగా లేని వారు మరియు నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి గుడిసెలు, పెంకుటిన్లలో నిర్వహించే వారికి, వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్ లకు మరియు వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ..వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ..పట్టణ సభలు మరియు మండల కేంద్రాల్లో.. మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ లబ్ధి చేకూర్చాలి

- నగర మాజీ అధ్యక్షులు వడ్డెం విజయ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




అర్హులైన వాళ్ళు అందరికీ ఇల్లు రేషన్ కార్డులు ఇవ్వాలి మంగళవారం నుండి జరిగే గ్రామ సభల్లో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఉన్నా వాళ్ళకి ఇల్లు, స్థలాలు లేని వాళ్ళకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అర్హత ఉన్నవారికి అందరికీ ఈ లబ్ధి చేకూరే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆ శాఖకు సంబంధించిన అధికారులను ఖమ్మం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అడక్ కమిటీ సభ్యులు నగర మాజీ అధ్యక్షులు వడ్డె%శీ%. విజయ్ కోరారు. ఈ అవకాశాన్ని 60 డివిజన్లోని ప్రజలు గ్రామ సభలో పాల్గొని దానికి సంబంధించిన అధికారులను కలవమని విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్దానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పలు గ్రామ సభలు సందర్శించి స్దానిక బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ లు , సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని మంచుకొండ, మధిర నియోజకవర్గం పరిధిలోని నాగులవంచ, పాలేరు నియోజకవర్గం పరిధిలోని మధులపల్లి గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు.

# పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు మట్టా.






సత్తుపల్లి జనవరి21 ప్రజా జ్యోతి.

పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగారం, తుంబూరు, కిష్టారం, సదా శివునిపాలెం,పట్టణంలో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే ఏర్పడిందని, పేదలు ఎన్నుకున్న పార్టీ అని, కచ్చితంగా అర్హులైన ప్రతినిరుపేదకు సంక్షేమ పథకం అందించటమే మా ధ్యేయం అని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని,ఈ పథకాలు కొనసాగుతాయని ఎవరికైనా సంక్షేమాలు అందని వారికి మళ్ళీ అప్లై చేసుకొని పొందాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల పార్టీ అని, నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ టైమ్ లోనే ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసామని, రేషన్ కార్డులు ఇప్పటి వరకు పేర్లు కూడా యాడ్ చేశామని, ఇంకా కొత్త కార్డులు కావలసిన వారికి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్, తాసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీ ఓ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు,గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, కమల్ భాష, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, రఫీ, వంగారి రాకేష్, యూనిస్, కాంగ్రెస్ నాయకులుకోలగట్ల చెన్నకేశవరావు,కావేరి అప్పారావు,బండారు మారేష్,బత్తుల నారాయణ, సుభాని,జవహర్లాల్, కొండపల్లి మహేష్,వనపర్తి మోహన్రావు,నడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక.





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**-నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి**

**-ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నిర్వహించిన గ్రామ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఐఐటి, జేఈఈ ప్రవేశాల ఆన్లైన్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినులకు నిపుణులతో గైడెన్స్ అందించాలి**

**-కళాశాల ప్రాంగణంలో ప్రతి బ్యాచ్ కు గుర్తుగా మొక్కలు నాటాలి**

**-డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రజెంట్ ప్రజా జ్యోతి**

విద్యార్థినులు విద్యావకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో డిజిటల్ ల్యాబ్ లో ఆన్ లైన్ ద్వారా ఐఐటి, జేఈఈ వంటి వివిధ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, కళాశాలలో మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఐఐటి, జేఈఈ ప్రవేశాలపై ఆన్లైన్ కోచింగ్ తో పాటు వివిధ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించాలని, అదే విధంగా పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణలో కూడా నిపుణులను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన అవగాహన అందేలా చూడాలని తెలిపారు. కళాశాలలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు సరిపోను ఉన్నట్లు, త్రాగునీటికీ ఇబ్బంది లేదని, కిచెన్ రూమ్ వర్షానికి కురుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో జిమ్ సామాగ్రి నీడలో ఏర్పాటు చేయాలని, పిల్లలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల కాంపౌండ్ చుట్టూ గ్రీనరీ ఉండే విధంగా మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థుల బ్యాచ్ కు గుర్తుగా కిచెన్ గార్డెన్ లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలో ఎక్కడైనా విద్యుత్ లూజ్ వైర్లు ఉంటే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, సౌకర్యాల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆడపిల్లలకు గతంలో చదువుకునే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం ఉన్న విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతి రోజు గుర్తుకు తెచ్చుకోవాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మనం మరో 10 మందికి మార్గదర్శనం చేస్తూ, వారు ఎదిగేలా సహాయ సహకారాలు చేయాలని అన్నారు . మంచి ఆహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, శిక్షణా సహాయ కలెక్టర్ లు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## మంగళవారం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ

**-సూరంశెట్టి కిషోర్**

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా ఈరోజు నుంచి మధిర మండలంలో పట్టణంలో గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది ఈ గ్రామ సభలో అందరూ కలిసి చర్చించి గ్రామంలో అర్హులకు అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా ఈ అవకాశం ప్రతి ఒక్కరూ వినియోగించుకోనెల కాంగ్రెస్ నాయకులు దగ్గర ఉండి పర్యవేక్షించాలి అని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుంది వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది మంగళవారం నుండి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈ గ్రామ సభలో పాల్గొని అర్హులకు సంక్షేమ



పథకాలు అందేలా చూడాలి సంక్షేమ పథకాలలో పేరు రాని వారికి వెంటనే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునేలా చూడాలి అని అన్నారు.

## సీతారామప్రాజెక్ట్ కెనాల్ నిర్వాసితరైతు లకు పరిహారం.

**-ప్రజా ప్రభుత్వంలో రైతులే రాజులు.**

**-ఎమ్మెల్యే మలోత్ రామదాసు నాయక్.**

**కారేపల్లి, జనరల్ 21, ప్రజా జ్యోతి:**



సీతారామఎత్తిపోతల పథకంలో భాగంగా లింకు కెనాల్ నిర్మాణంలో సింగరేణి మండల పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు రైతు సోదరులకు ఎకరాకు 21 లక్షలు చొప్పున పరిహారం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీతారామప్రాజెక్ట్ లింక్ కెనాల్ నిర్మాణంలో సింగరేణి మండల పరిధిలోని రైతు సోదరులకు చెందిన భూములు కోల్పోవడంతో భూ నిర్వాసితులకు చరిత్రలోఎన్నడూ లేనివిధంగా పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించిందనీ తెలిపారు. ఎల్లప్పుడు నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్ని నిధులైన మంత్రులసహకారంతో తీసుకువచ్చేందుకు తానుఎల్లప్పుడు ముందువరుసలోఉంటానని తెలిపారు,

## కళాశాల విద్యార్థులకు రాగిజావ పంపిణి.

**సత్తుపల్లి జనవరి21 ప్రజా జ్యోతి.**




తెలంగాణ ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. మార్చి నెలలో పబ్లిక్ పరీక్షలు రాసేందుకు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, దృఢత్వం కోసం ఈ రాగిజావను అప్పుడే చేశారు. ఈరోజు నుంచి మార్చి 5వ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం నిరంతరంగా ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాగ్యలక్ష్మి తెలిపారు. దీని వలన విద్యార్థులకు ఆరోగ్యంగా, బలంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లలితమ్మ,ప్రమీల, వనజారాణి,కల్పన,సత్యనారాయణ,కృష్ణవేణి,వెంకటేశ్వర్రావు,జాబిన,సంధ్యారాణి, ప్రియాంక,వెంకటేశ్వర్లు,సీత, సౌజన్య,విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం చేసిన గౌసుద్దీన్.



**కారేపల్లి, జనవరి 21, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రానికి చెందిన షేక్ జాఫర్ జామై మసీదులో మోజన్ గా పనిచేస్తున్నడు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుడు మంగళవారం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ 5000 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, సద్దాం హుస్సే న్, అబ్దుల్, వాహెబ్, ఫిరోజ్, యాకూబ్, పాష తదితరులు పాల్గొన్నారు.

# డిప్లోమా ఫలితాల్లో యస్.బి.ఐ.టి విద్యార్థుల విజయ దుందుభి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నిన్న స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రకటించిన డిప్లొమా ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించారు. సి.యస్.సి. విభాగము నుండి 4 గురు, ఈ.సి.ఈ., విభాగము నుండి 3 గురు, ఈ.ఈ.ఈ. నుండి 2 విద్యార్థులు 9.8 మార్కులు సాధించారు. సి.యస్.సి. నుండి 11 మంది, ఈ.సి.ఈ., నుండి 7 గురు, ఈ.ఈ.ఈ. నుండి 4 గురు విద్యార్థులు 9.5 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహీరుద్దీన్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# అయితగాని జనార్ధన్ కు తెలుగు కీర్తి అవార్డు.

-వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు శ్రీ శ్రీ కళావేదికల సంయుక్త సత్కారం.



ఖమ్మం జనవరి21 ప్రజా జ్యోతి.

తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ శ్రీ కళావేధిక మరియు వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలు అందించారు. విజయవాడ నగరంలో శ్రీ కొత పూర్ణానంద విలాస్ కళావేధికలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన యువ కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన అయితగాని జనార్ధన్ సాహితీ ప్రతిభకు గాను ఆయనకు తెలుగు కీర్తి అవార్డు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి భీమన్న గారి సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళావేధిక సీ ఈ ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి, ఈశ్వర్ భూషణ్, బోయపాటి చంద్రశేఖర్, తీగల సుదర్శన్ తో బాటు రెండు తెలుగు రాష్ట్రాల సాహితీ వేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు..

తల్లాడ, జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):



తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమల్లో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. వాటిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల లిస్టు బయటకు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఆత్మీయ భరోసాలు భాగంగా భూములు ఉన్నవారికి సైతం పేర్లు వచ్చాయని, అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారుల జాబితా రాలేదని గ్రామస్తులు వాపోయారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా గతంలో ఇల్లు, భూములు, ఆర్థికంగా ఉన్నావారి పేర్లే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్గానికి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు వచ్చిందని, వాటిని పరిశీలించి అధికారులు అర్హులైన జాబితాను తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జనవరి 23న జాబ్ మేళా నిర్వహణ

-జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం అయిన శ్రీరామ్ గ్రూప్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 23న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఎంపిక కాబడిన వారికి 14 వేల నుండి 21 వేల వరకు వేతనం ఉంటుందని, 20 నుండి 35 సంవత్సరాల వయస్సు గల పురుషులు అర్హులని, ఏదేని డిగ్రీ, ద్విచక్రవాహనం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నవారు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరసనల మధ్య గ్రామ సభలు.

-తప్పులతడకగా లబ్ధిదారుల ఎంపిక.
-సర్ది చెప్పే ప్రయత్నం చేసిన అధికారులు.
-గ్రామ సభలలో నిరసనలు.

కారేపల్లి, జనవరి21, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాల ఎంపిక ప్రక్రియ కొరకు సింగరేణి మండలంలో మంగళవారం నుండి ఏర్పాటుచేసిన గ్రామసభలు ప్రజల నిరసనల మధ్య కొనసాగింది.మండలంలోని 41 గ్రామపంచాయతీలకు గాను 21వ తేదీన 15 గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొరకు అధికారులు గ్రామ సభలు నిర్వహించారు.గ్రామ సభలు నిర్వహించిన దాదాపు అన్ని గ్రామాలలో అనర్హులకు లిస్టులలో అవకాశం కల్పించి, అర్హులను ఎంపిక చేయటంలో అధికారులు విఫలమయ్యారని నిరసనలు వ్యక్తం చేశారు. సంబంధిత గ్రామసభలలో



అధికారులు ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజల నిరసన మధ్య సమావేశాలను ముగించారు.గ్రామసభలలో మండల ప్రత్యేక అధికారి జి. గంగాధర్,ఎంపీడీవో జి. సురేందర్,తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్,ఏవో బట్టు అశోక్ కుమార్,ఎంఈఓ జయరాజు, ఎంపీఓ. రవీంద్ర ప్రసాద్,ఎస్ ఐఎన్ .రాజారాం తోపాటు ఆయా గ్రామపంచాయతీ సెక్రటరీలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు ఎం.వి.ఐ జొన్నలగడ్డ.

-వృత్తి నైపుణ్యము గల వారిని డ్రైవర్లుగా నియమించండి.

సత్తుపల్లి జనవరి21 ప్రజా జ్యోతి.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సత్తుపల్లి ఎమ్ వి ఐ జొన్నలగడ్డ శ్రీనివాస్ రావు అన్నారు. లారీ డ్రైవర్లు,యజమానులకు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ కుటుంబాలకు దూరం కావద్దని,రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు సందర్భంగా కిష్టారం లోగల లారీ ఆఫీస్ లో ఈ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యం గల వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించాలని,లారీల యజమానులకు సూచించారు. డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు . డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలని సూచించారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, పరధ్యాసలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకుగురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్, డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం, , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు




ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. అనంతరం డ్రైవర్లచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేపించారు.రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని, మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని లారీ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , సింగరేణి లారీ ఓనర్స్ అసోసియేషన్ సంఘ బాధ్యులు రమేష్ రెడ్డి, మౌలాలి, చిన్నంశెట్టి శ్రీనివాసరావు,రాంబాబు ,రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ తో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలి







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఇంగ్లీష్ తో విద్యార్థుల ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిపిఆర్సి భవనంలో జరిగిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చరిత్రలో జరిగిన అనేక అద్భుత విషయాలను ప్రజలకు అందిస్తున్న మాధ్యమం భాష అని, అందుకే భాషల్లో రాణిస్తే ఇతర సబ్జెక్టు లలో కూడా విషయ పరిజ్ఞానాన్ని తేలికగా నేర్చుకుంటారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి ఉపాధ్యాయులు వారికి విద్యను అందించాలని, తద్వారా వారిని తరతరాల పేదరికం నుండి బయటపడేలా చేయాలని అన్నారు. ఇంగ్లీష్ లో ఆత్మ విశ్వాసంతో సంభాషణలు చేసేలా అందరూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా సబ్జెక్టు ఫోరం లు అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ఆ రకంగా మంచి కార్యక్రమం నిర్వహించిన ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఖమ్మం వారిని అభినందించడమే కాకుండా, కార్యక్రమ నిర్వహణకు తోడ్పాటు అందించిన 26 మంది ఆంగ్ల ఉపాధ్యాయులను కలెక్టర్ స్వయంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంత అద్భుతంగా ఆంగ్లం లో ఉపన్యాసం ఇవ్వడం స్ఫూర్తివంతంగా ఉందని, ఇదే రకమైన ఆత్మ విశ్వాసం భవిష్యత్ లోనూ కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభ ను మరింత మెరుగు పరచుకోవాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరాశర్మ, డిసిఇబి సెక్రటరీ నారాయణ, సిఎంఓ రాజ శేఖర్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి జగదీష్, బత్తిని రామనాదం గౌరవ సలహాదారు కె. శ్రీనివాసరావు, ట్రెజరర్ సువర్ణ ప్రసాద్, భాస్కర్ నెల్లూరి నాగేశ్వర్ రావు, షఫీ, ముజీబ్, అప్రు, శ్రీను, వసంత, శారద, ఆశ, శ్రీదేవి, జయరాజు, శంకర్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కల్లాల్లో ఉన్న మిర్చిని ఎత్తుకెళ్లిన దొంగలు..





**-రైతులు పంటలను కాపాడుకోవాలి..**

**-తల్లాడ రైతు దగ్గుల శ్రీనివాసరెడ్డి..**

**తల్లాడ, జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):**

కల్లాల్లో ఉంచిన మిర్చీని దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం తల్లాడలో చోటుచేసుకుంది. తల్లాడకు చెందిన రైతు, తల్లాడ మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి తల్లాడలోని కేతినేని థియేటర్ నుండి అన్నారుగూడెం వెళ్లే రహదారిలో రెండు ఎకరాల న్నర మిర్చిని సాగు చేశారు. ఈ నేపథ్యంలో పంటచేతికి రావడంతో ఆదివారం కూలీలతో మిర్చిని కోసి చేను పక్కన కల్లాల్లో ఆరబోశారు. దీంతో ఆ రహదారులో వెళ్లే దొంగలు రాత్రి వేళల్లో సుమారు ఐదు బస్తాల మిర్చిని ఎత్తుకెళ్లారు. కూలీలతో మిర్చి కోసి ఆరబోసి రాత్రి సమయంలో ఇంటికి వెళ్లిన సదరు రైతు శ్రీనివాస రెడ్డి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి ఐదు బస్తాలు మాయమయ్యాయి. సుమారు రెండు క్వింటాల మిర్చిని చోరీ చేశారు. కేతినేని థియేటర్ రోడ్ లో వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో ఇదే అదునుగా భావించిన దొంగలు రాత్రివేళ వచ్చి మిర్చిని చోరీ చేశారు. గమనించిన రైతు ఈ విషయం తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రైతులు అప్రమత్తంగా ఉండాలి.. శ్రీనివాస రెడ్డి.. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దొంగలు చోరీ చేస్తున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాసరెడ్డి తెలిపారు. అవసరమైతే రాత్రి వేళల్లో కల్లాల వద్ద నిద్రించాలని పేర్కొన్నారు. పోలీసులు కూడా ఈ ప్రాంతంలో రహదారులు వెంట ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నిఘా పెంచుతాం..లి తల్లాడ ఎస్సై కొండలరావు లిమిర్చి చోరీకి గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, మండలంలో నిఘాను, పెట్రోలింగ్ పెంచుతామని పేర్కొన్నారు. ఆ పరిధిలో సీసీ కెమెరాలు ఉంటే పరిశీలిస్తామన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

## శ్రీ వాసవి మాత దేవాలయం లో ఫిబ్రవరి 10 న దీక్ష

**-పసుమర్తి శ్రీనివాస్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఆర్య వైశ్య ఆస్తులు పరిరక్షణ, ఆర్య వైశ్య పెద్దలుపై చేసే కుట్రలు, పేద, మధ్య తరగతి ని ఎదగ కుండా పదవులు అడ్డం పెట్టుకొని భరీ తెగింపు, చేష్టలు చేసుకుంటూ బైలా, సొసైటీ రేసిస్టెన్ లేకుండా చేస్తున్న కార్యక్రమలను ప్రశ్నిస్తే వారిపై కుట్రలు చేసి పదవులు నుండీ తొలగించుట, ముఖ్యం గా నేలకొండపల్లి వాసవి భవన్ నిధులు మల్లింపు, దూర్వినియోగం చేయడం లక్షల్లో నష్ట పోయిన వాసవి భవన్ ఆదాయం, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి పై కుట్ర తో తొలగింపు, శాశ్వత సభ్యత్వం తొలగింపు, వంటి పలు కుట్రల పై దీక్షకు కూర్చోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది మరల ఇటువంటి విషయలు, ఖమ్మం జిల్లా లో మరొకసారి ఎవ్వరికీ జరగ కుండా నేను చేసే ఈ దీక్ష కు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య పెద్దలు నా దీక్ష కు సంఘీభావం తెలపాలని కోరుతున్నాను, అని అన్నారు.

# మామిడి పూత దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు



**కల్లూరు జనవరి 21(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి,మల్బరి పంటలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.మంగళవారం ఉద్యాన శాఖ అధికారి నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పట్టు పరిశ్రమల శాఖ జిల్లా ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి పంటలకు పలు రాయితీలు అందిస్తుందని రైతులు పంటల సాగు కొరకు ముందుకు రావాలని కోరారు.మామిడి రైతులు పూత దశలో ఉన్న మామిడి పంటలను తెగుళ్ల భారీ నుంచి కాపాడుకోవాలని అన్నారు. తేలికపాటి నీటి తడులు పెట్టాలని, తేనె మంచు పురుగుకు ఇమిడా లేదా తయోమితాక్షిన్ స్ప్రే చేయాలన్నారు.తామర పురుగుకు విప్రోనిల్ 2 ఎం.ఎల్/1లీ. నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఉద్యాన శాఖ అధికారి నగేష్,కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాఖ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్,శాస్త్రవేత్త చైతన్య,అసిస్టెంట్ సెరి కల్చర్ ఆఫీసర్ కామేశ్వరరావు రైతులకు పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డ్రిప్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం. లక్ష్మణ్,టి సుమన్,డి సురేష్, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన పోలీస్ వార్షిక క్రీడలు

**-ఓవరాల్ చాంపియన్ గా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టులి**

**-వ్యక్తిగత విభాగంలో పురుష, మహిళ కానిస్టేబుళ్లు (%జూ=)లి**

**-విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన పోలీస్ కమిషనర్లి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 మంగళవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు వేడుకలకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ 100 మీటర్ల పరుగు పందెం, వైరా %జం% ఖమ్మం రూరల్ డివిజన్ల టాగ్ ఆఫ్ వార్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. టాగ్ ఆఫ్ వార్ ఫైనల్ లో ఖమ్మం రూరల్ విజయం సాధించారు. ఆనంతరం ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్, వైరా ,కల్లూరు, డివిజన్లు, ఆర్మ్ డ్ రిజర్వ్ , ట్రాఫిక్ నుంచి పాల్గొన్న పోలీసు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ క్రీడ పతకాన్ని పోలీస్ కమిషనర్ కి క్రీడాకారులు అందించారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్లో వ్యక్తిగత చాంపియన్ గా సిఏఆర్ కానిస్టేబుల్ బి.గణేష్, మహిళ కానిస్టేబుల్ ఎల్ భావాని నిలిచారు. ఓవరాల్ చాంపియన్ గా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు నిలిచింది. స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన విజేతలకు, జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... మారుతున్న పరిస్థితులలో పోలీసింగ్ అనేది చాలా సవాల్ తో కూడినదని అలాంటి చాలెంజ్ లను సమర్ధవంతంగా ఎదుర్కోని ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకమని అన్నారు. పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పండుగ వాతావరణంలో కొనసాగిందని, పోలీసులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బందిఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. క్రీడలు విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, పోలీసు అధికారులను అభినందించారు ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, క్రికెట్, షటిల్ బాట్మింటన్, షాట్పుట్, డిస్కస్త్రో, హైజంప్, లాంగ్లింప్, రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 1500 మీటర్స్, 4ఐ100 మీటర్స్ రిలే, 4ఐ400 మీటర్స్ రిలే తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మహిళా పోలీస్ లు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొవడం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, సాంబరాజు, ఫణిందర్ , రవి, ఫణిందర్, వేంకటేశ్, సర్వర్, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా జరిగిన గ్రామసభ



**కల్లూరు జనవరి 21(ప్రజా జ్యోతి):**

మండలంలోని రఘునాథ గూడెం రైతు వేదిక నందు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామ సభ సజావుగా జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో గుర్తించిన అర్హుల జాబితాను గ్రామ ప్రజల అందరి ముందు పేర్లు చదివి వినిపించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా 76 మందిని,ఆత్మీయ భరోసా 52 మందిని,రేషన్ కార్డులకు గాను 31 మందికి 25 మంది అర్హులుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోవాల్సిన వారు అధైర్య పడకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.ఎటువంటి గొడవలు లేకుండా సభ సజావుగా జరిగేందుకు సహకరించిన గ్రామ ప్రజలను అభినందించారు.ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎమ్మెల్యే రాగమయి కృషితో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని అందరూ సంతోషంగా ఉండాలని గ్రామ ప్రజలను కోరారు.రైతు భరోసాలో అందరూ అర్హులుగానే ఉన్నారని,కొత్తగా పాస్ బుక్ పొందినవారు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఈఓ శిరీష అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, గ్రామ స్పెసల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,సిడిపిఓ నిర్మల జ్యోతి,అంగన్వాడి సూపర్వైజర్ సుజాత,ఏఈఓ శిరీష,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుక్క రానా,కర్ణాటి రామకృష్ణారెడ్డి,జానపాటి వెంకటేశ్వర్లు,బండి వజ్రం,ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ ముఖ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

**-ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సిహెచ్ ఆర్ ..వి ఫణి0ధర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

“విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. ఒక్క ముఖ్య విషయం గుర్తుంచుకోండి, ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.మన ఆశ, అత్యాశలే సైబర్ నెరగాళ్ల ఆయుధాలు

కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్ వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చెయ్యగలరు. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి” అని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సిహెచ్ ఆర్ వి ఫణి0ధర్ తెలిపారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

**-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు**

**-దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు, అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు**

**-గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే**

**-గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్లి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తును విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో మొదటి రోజు 208 గ్రామ పంచాయతీలలో, 42 మున్సిపల్ వార్డులలో మొత్తం 250 సభలు ప్రశాంతంగా జరిగాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు అధికంగా దరఖాస్తులు అందించారని, ప్రతి దరఖాస్తులు పరిశీలిస్తూ విచారించి అర్హులైన ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక.





-పథకాల అమలు నిరంతర ప్రక్రియ
-కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత

పాలేరు జనవరి21 ప్రజా జ్యోతి



ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని కుసుమంచి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత అన్నారు. మంగళవారం కూసుమంచి మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని భగత్ వీడం గ్రామంల స్పెషల్ ఆఫీసర్ రంజిత్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతిరావు, గట్టుసింగారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆర్. వాణి, పంచాయతీ కార్యదర్శి. ఉపేందర్, కొత్తూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి. అపర్ణ, పంచాయతీ కార్యదర్శి. రఫీ,మునిగేపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ బి. కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి. నాగమణి,నర్సింహుల గూడెం గ్రామ స్పెషల్ ఆఫీసర్ రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి .యాకూబ్ పాషా,పెరిక సింగారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి. సుస్మిత,చౌటపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ బొంకే , పంచాయతీ కార్యదర్శి. రాజశేఖర్, మల్లాయగూడెం గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి .శేఖర్ బాబు, పంచాయతీ కార్యదర్శి. నాగమణి, నేలపట్ల గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి. అఖిల్, పంచాయతీ కార్యదర్శి. రవి,తురకగూడెం గ్రామ స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి. మాధవి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో గ్రామ సభలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు మాట్లాడుతూప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి



చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ సభల అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్దిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని గ్రామ స్పెషల్ ఆఫీసర్లు తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని వారు తెలిపారు. ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు సౌమ్య, వంశీకృష్ణ, మానస, రవీందర్, ప్రియాంక, రవితేజ, వివిధ గ్రామాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫర్విన్, ఉమా, పుష్పావతి, రమాదేవి, సువర్చల, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల గ్రామదీపికలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురుకులాల్లో ప్రవేశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఫిబ్రవరి 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సి.ఓ.ఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ.ఎస్. ఖమ్మం, పరిగి ఎస్.ఓ.ఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు, ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల, ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.in నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపిక పారదర్శకంగా లేనిచో తీవ్ర పరిణామాలు తప్పదు..

-కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్..

తల్లాడ, జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్):



లితెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల్లో భాగంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గొల్లగూడెం గ్రామంలో లబ్ధిదారులకు ఎంపిక గందరగోళంగా ఉందన్నారు. హైదరాబాదులో ఉండి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరైనది కాదు అన్నారు. అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు తదితర జాబితాను సిద్ధం చేయాలన్నారు. గొల్లగూడెంలో చేసిన లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని, మరోసారి లబ్దిదారులు తయారుచేసి అధికారికంగా ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు.